గీ. వమ్ము వ్రావు; నుపాసకో ♦ పాస్య భేద
మంతయు నశించు నిటువంటి ♦ యవసరమున;
నందుచేఁ బ్రాజ్ఞులమతంబు ♦ నం దొకటియె
పూర్ణభక్తియు, నద్వైత ♦ ముక్తి సఖుఁడ!
కావున భక్తిస్వభావ, భక్త్యనుభవంబు లన్నికాలంబుల నన్ని దేశంబుల నన్నిమతంబుల నొక్కటే.

పారి.—నే నివేళఁ జరితార్థుఁడ నైతిని. ఇఁకఁ బ్రదర్శనకార్యమునకై మన మేగుదము.

గీ. అల మహాహ్లాదమున మైమ జ్జ ♦ నమరినట్టి
కాఁగడా లామరావణ ♦ కదనరంగ
తిమిరమును బాపినట్లు నీ ♦ దివ్యసూక్తు
లార్య! నాయజ్ఞతాసంశ ♦ యముల డుల్చె.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.

దీ—(అప) నే నెఱుఁగుదును గాదా? నేను జెప్పినదానికి నీవు ‘ఊఁ’ యనుచుండుము.

మ—(అప) ఆలాగే.

దీ—మహారాదరా! ఇంకఁ దెగలేదు కదా!

రావ—తెగున దేది?

ద్వా—(తనలో) గొంతుక.

దీ—మహాప్రభూ! తెగుట యనఁగా నంజనమున స్వరూపదర్శన మగుట.

రావ—ఆలాగా? అటులైన నెప్పుడు తెగును?

దీ—శీఘ్రముగనే.

ద్వా—(తనలో) ఆ! శీఘ్రముగనే. రాముఁడు వచ్చినతరువాత నందఱు కుత్తుక లొక్కసారి తెగును.

మ—ఇప్పుడు విడినది.

ద్వా—(తనలో) ఆయుర్గ్రంథి—

దీ—దీపములచాలు గనఁబడుచున్నదా?

మ—మొదట నొక్కదీపము గానఁబడి యదే యనేకదీపములుగ విరియఁ బారినది.

ద్వా—(తనలో)

గీ. కరచరణశీతలతకంటె ♦ కటుతరోర్ధ్వ
గశ్వసనమునకంటె నె ♦ క్కటగువస్తు
వెన్నె వస్తువులుగఁ గాని ♦ పించు టధిక
సన్నిహితమృత్యునిశ్చయ ♦ సంజ్ఞ గాదె?

రావ—మహారాదరా! ఇప్పు డేమి కానఁబడుచున్నది?

ద్వా—మహారాజా! మీ రడిగిన విడ నేరదు.

మ—(అప) దీర్ఘకాయా! ఏదియో యొకటి ప్రేలవలయును గాదా? చెప్పుము.

పుటుకు పుటుకు రవ ♦ ములగములును సహా
గమనాఢ్యసుందరీ ♦ కచచ యోద్ధ
దుర్గంధములు మాత్ర ♦ దూరబాలాక్రంద
నములు దుర్గంధహే ♦ యమృగతతిక
ళేబరా కబళన ♦ లీలా విలోలిత
దారుణ గృధ్రనా ♦ దములు భూత

గీ. తాండధ్వనులును హోమ ♦ దత్త వేద
వలు గలసి పెద్దగోలయై ♦ కలకలమయి
యల్లకల్లోలమై పెద్ద ♦ నల్లకాడ
యి చెడిపోవును నీరాష్ట్రి ♦ మీరుయుద్ధ
పక్తచిత్తత నుండ రా ♦ క్షసవరేణ్య.

రావ—ఏమి! అసందర్భప్రలాపము లాడుచుంటివి. యుద్ధమున జయాపజయములు సందేహాస్పదము లని యంద ఱెఱింగి యుండ —బుత్రమిత్ర కళత్రాదులతో నశింతు నని నీవింతనిశ్చయ—నెట్లు చెప్పఁగలవు?

విభీ—మహాప్రభూ ఈరాక్షసవంశమునకు రాఁబోవుమహాపదను క్రూడనే చెప్పుచుంటినా? పక్షులో! మృగములో! కీటకము— పంచభూతములో!

సీ. హోమాజ్యపాత్రికఁ ♦ జీమలుచేరెను
త్రేతాగ్ను లతిమంద ♦ దీప్తినొందె
వార్వాహసంఘంబు ♦ వర్షించు నస్రంబు
భానుండు కాలాంక ♦ భాజియయ్యె
పరికంపనాతిభీ ♦ కర మయ్యె ధారిణి
వృక్షాళి సుమఫలా ♦ పేత మయ్యె

వంశనాశనమును జ్ఞాతి ♦ వాఁడు గోరు
ధరను దాయాదికంటె భీ ♦ కరుఁడు లేఁడు.
గీ. చేతబడిఁ జేసి చంపఁ గాం ♦ క్షించు నొకఁడు.
వంటఁ జేయునతనిఁ ద్రోసె ♦ వైద్యుఁ ద్రోసె
చేరి గరళప్రయోగంబుఁ ♦ జేయు నొకఁడు
రాజు గలచోట నుండనీ ♦ రాదు వీరి.

ఛీ! ఛీ! నీమొగము చూడ రాదు. కులపాంసనా! అధ—
మా! ఫో! ఫో!

విభీ—కాలచోదితులై పోవువారు మహాప్రభూ! మీరైయున్నారు.
జానకిని సమర్పించి యిహపరతారకము లగు శ్రీరామపాదము
బట్టి కృతార్థు లగుఁడు.

రావ—రాఘవకింకరా! రామదాసానుదాసాధమా! ఆతనిపాదముల
నీవే పట్టుకొనుము పో, పో శీఘ్రముగఁ బో! లేనియెడ న
తనిపాదసాన్నిధ్యమునఁ బంపునట్లొకతన్నుఁ దన్నెదను (లేచును.

కుం—మహాప్రభూ! శాంతింపుఁడు.

విభీ—మహాప్రభూ! కానిండు. అగ్రజులును బూజ్యులు నగు మీ
సేవ తిరిగి నాకు లభించునా? ఓయసురవరులారా! మీ
ఱు వధింపఁబడువారే. స్వలాభము నైన నపేక్షించి
రాజుగారిబుద్ధిని మరల్పుఁడు. నాకు సాధ్యమైనది కాదు. మహా
ప్రభూ! మీరు రామబాణనిహతు లగుట నేఁ గాంచలేక యి
ట్లు పలికితిని. స్వామీ! క్షమింపుఁడు. మీకు సుఖ మగుఁగాక!
నేను బోవుచున్నాను. ఇదె నమస్కారము.

(నిష్క్రమించును.)

రావ—కుంభకర్ణా! చూచితివా? నీతమ్మునినిర్ణయము? నీయభి
య మేమి?

బోధించిరి. ఎందఱు చెప్పినను రాముఁడు లక్ష్యపెట్టక పో
యెను. 7/47

మ—గొప్పవారి కందఱకు ముఖ్యగుణ మీమూర్ఖతయే.

దీ—మూర్ఖత గాదఁట—ఆశ్రితపక్షపాత మఁట—భక్తవాత్సల్య మఁ
ట—ప్రపన్నపర్యాదరణ మఁట—శరణాగతరక్షణ మఁట—

మ—ఏడిచినట్లే యున్నది. అశక్తికి, నజ్ఞానమునకు, నప్రయోజకతకు,
నధైర్యమునకు, నవకతవకకు వైష్ణవసాంప్రదాయమున ననేకవి
చిత్రపవిత్రనామము లున్నవి. సతి యాసన్నయైనపుడు, మృతి
యాసన్నమైనపుడు మతి దూర మగును గాదా?

—ఆలాగు కాదు. అపు డాతనిధీరోదాత్తుఁడు కోసినకోఁత లిన్నియా?

——ఆలాగా? ఇతనిధీరోదాత్తత గూనపులిపన మేనా? ఆతనివికత్థనా
టోప మెట్లు?

—"గీ. రాక్షసపిశాచయక్షవా ♦ రముల నైన
నఖముఖక్షేపణమునఁ గుం ♦ ఠన మొనర్తు
సర్వపలలాశతతివధా ♦ చరణమునను
కాలదండంబె నాసాయ ♦ కంబు నిజము.

గీ. రావణభ్రాంతయైన గా ♦ నీ విదేహ
రాజతనుజాపహర్త యా ♦ రావణుండు
నైనఁగానీ, యిటకు శర ♦ ణార్థి యగుచు
రా నభయ మిత్తు నేది యే ♦ మైన సరియె"

మ—బాగు. గూనపులి యఱచును గాని కఱచునా? ఆలాపములతో
నసురవధ మగునా? ఔను గాని—

క్షే—అదేమి? స్వవచనవ్యాఘాతముగఁ బలుకుచుంటి వేమి?

సు—ఏదియోఁ చెప్పఁబోయి యూఁతగొన్నట్లుంటిని.

కె—అదేది?

గీ. అవిరళచతుర్దశభువన ♦ భవనసంప్ర
దీపనోజ్జ్వలదస్మదు ♦ దీర్ణశౌర్య
కీలికాళిచే నీకనుల్ ♦ కాలిపోయి
నను స్పృశింతు వైనను నీకుఁ ♦ దనువు లేదె?

గీ. శౌర్యరసపాటవమునను ♦ సమయసముచి
తప్రశస్త్రనూయాకలా ♦ దక్షతను యు
దుల గెలువఁదగు ముకుమూసి ♦ మడిని గట్టి
పోరసిల్లినఁ జత్తురే ♦ వైరివరులు.

గీ. శ్రీగిరిమకుఁ బొంకితనము; ♦ త్యాగమునకుఁ
గఱకుఁదనము; కవితకు వా ♦ క్తస్కరతయు;
వీర్యమునకు మాయయు; వన్నెఁ ♦ బెట్టు; బండ
బలము తలఁ గొట్టుకొనుటకే ♦ పనికివచ్చు.

ఇంతటిని నీకు మాటలచేత నే నుపదేశించుచుంటిని గా రా
ముఁడు నీకుఁ గ్రియచేతనే యుపదేశించినాఁడు గాదా?

రా—ఏమి చేసె?

రా—ఏమి చేసినా! మఱపా! మొండితనమా? సిగ్గుమాలినతనమా ఏమిచేసినా? నీతండ్రిని జంపి—నీగొంతుకఁ గోసి—

సీ. చప్పాటునఁ బొంచి ♦ చట్టున విల్వంచి
చిటుకు మనకయుండఁ ♦ జిటుకలోన
నీపరాక్రమంపైన ♦ నీతండ్రి నిట్టె నీ
ళ్లనగకుండఁగ వడిఁ ♦ బుడమిఁ బడఁగ
జేసినవాఁడుని ♦ చేష్ట దొంగతనము
కాదో! మహామాయ ♦ కాదో! గుంట
నక్కతనము గాదో! ♦ నాన లేక, భుజసా
రమును లేక, మగత ♦ నమును లేక,

ఆం—సంసారసముద్రతారకుఁ డైనమహానుభావున కీసామాన్యపని యేమిలెక్క?

రావ—సంసారసముద్రతారకత మాట తరువాతఁ జూచుకొనవచ్చు—

ఆం—వినవా తెల్పెదనో నా? యింకఁ గొలఁదిదినములకే—

రావ—నేవినియుంటిని. సముద్రగర్వభంజనుఁ డని, వార్ధినుఁ డని, రాముని వేనోళ్ల పొగడుచు భూమ దేవత లైన దేవద్విజపీకలు మదగ స్తుతులు సేయుచున్నారఁట. అంద విరాదు కిచకిచలాడుచు నుపాంగముఁ బట్టుచున్నారఁట. ఘుఁజ! వార్ధిబంధనమున రామునిప్రయోజకత యేమున్న శిల్పశాస్త్రప్రవీణుఁడై విశ్వకర్మసుతుఁడై తత్తుల్యుఁడైన నల చేయించినమొదల రాముని గీమునిపస బయటఁబడి యుండును

ఆం—వానలునిమాని నిర్విర్వ్యమే బాధింప శ్రీరామచంద్రుఁ డా గర్వభంగ మొనరించెను.

రావ—ఆ! నృపాకలహ మారంభ మైనదా? అదెట్లు?

ఆం—రాళ్లఁ దెచ్చి సముద్రముపై నాతఁడు పడవేయుసరికి నవి ప్రవాహపాటనమున వెంటనే కొట్టుకొనిపోవ నారంభి- -ంచెను. ఏమియుఁ దోఁచక రామచంద్రునితో నీసంగతి చెప్పెను.

రావ—తరువాత?

ఆం—ప్రతిపాషాణఫలకముపైనను 'రామ, రామ,' యని వ్రాసిన నాతఁ డవి సముద్రముపైఁ బడవేయు మని రామభద్రుఁడు సెలవిచ్చెను. అంతట రాలు నీటివేగమునఁ గొట్టికొనిపోకుండ [illegible] నవి యొకటితో నొకటి యతుకుకొనెను.

[illegible]— [illegible] రాత్మస్కథ.

లక్ష్మ—ఛీ! పాతుభోతా! పోవుచుంటివా? ఆయన్నతచే నీవేలాగైనం జావక తప్పదు.

గీ. చావు, చాయయు నెప్పుడు ♦ జనుని వెంట
నంటుంగాంగి యుండును భయ ♦ మంది పరుగు
లిడిన నెట్లుగా వానిఁ ద ♦ ప్పించుకొనును
దన్నుఁ దప్పించుకొని తాను ♦ దారిఁ దరమె?

గీ. మరణము బహిరాయాతనా ♦ మగ్రి కాదు
లోనిజీవ మూడుట చావు; ♦ ప్రాణ మెటను
జనుఁడు పోవు నట కె తీసి ♦ కొనుచుఁబోవు
చుండియును మృతి కెట్లుగా ♦ నోసరిలుట?

(నేపథ్యమున) హా! హా! లక్ష్మణా! లక్ష్మణా!

లక్ష్మ—పిరూపాతకుఁడు గతించినాఁడు.

గీ. లక్ష్మణా! యని పేఁడు గూ ♦ లంగ నేత
దక్షిలకష్టదశాహేతు ♦ వైనపూర్వ
కృతిక్రియకురంగమరణంబు ♦ స్మృతికి వచ్చి
యొడలు క్షణములోపల నీరు ♦ విడిచె నకట!

(నేపథ్యమున) లక్ష్మణా! లక్ష్మణా! అచ్చటనే యుండుమా! ధనుర్ధరుఁడవై యక్కడనే యుండుమా!

లక్ష్మ—హా. హా. ఇప్పుడు యథార్థముగ శ్రీరామచంద్రమూర్తియే నన్నుఁబిలుచుచున్నాఁడు. సీతావియోగదుఃఖ మాకరుణ నను దుర్ నెంతగా బాధించుచున్నది. ఇది జనస్థాన మనియు, మారీచుఁడే లక్ష్మణా! యని యఱచె ననియు, సీతయొక్క చాపవానికై నేను గాఁపుంటి ననియు, మునుపటివలెనే నేను తొందరపడి సీతను ద్యజించి వత్తు ననియు, సందేహపడి యక్కడనే కాపున్నకవహిస్తుఁడవై యుండుమా,,యని యామహానుభావుఁడు మహా

నాకీతనితోఁ బోరాడుట కమితోత్సాహముగ నున్నది. నన్ను క్షమించి మీ రిప్పు డీతనితో యుద్ధము మానుకొనుఁడు.

లక్ష్మ—నీ కుత్సాహభంగము నే నేల సేయుదును? ఎప్పటికైన నీతఁడు నా బారి పడక పోవువాఁడు గాఁడు లే.

ఇంద్ర—హా. హా. చండాలుఁడా! ఎంతతన్నుఁ దన్నితివిరా? ఇఁక నీవు చచ్చినవాఁడవే. (మీఁది కెగిరి జుట్టుఁ బట్టుకొనఁబోవఁ దప్పించుకొనును.) దూరముగఁ బోయెద వేమిరా? పిఱికిపశువా! ని న్నెక్కడనో చూచినట్లున్నదిరా. నీ వెవఁడవు?

అంగ—ఏమి మదాధికత? ఏమి నేత్రావరోధము! ఏమి మేధాశూన్యత! ఎక్కడనో చూచిన ట్లున్నదా? బుద్ధిహీనా! ఈయుదయమున నీశాఖనగరాభవనగోపురమును విఱుఁగఁ గొట్టుచుండ—దానిమీఁద నేమో జ్ఞప్తికిఁ దెచ్చుకొనుము.

(నేపథ్యమున) వత్సా? అంగదా? లక్ష్మణకుమారుఁ డచ్చట నున్నాఁడా?

లక్ష్మ—సుగ్రీవా? అంగదేంద్రజిత్తుల వాక్కలహము వినుచు నిలువఁబడితిని.

(నేపథ్యమున) అత్యాశ్చర్యానందదాయక మగు శ్రీరామచంద్రుని సమరనైపుణ్యము చూడుము. హా! రోమహర్షణ మగుచున్నది. కన్నులకైకౌతుకముగ నున్నది.

లక్ష్మ—సుగ్రీవా! చూచుచున్నాను. ఆహా! ఎంతవింతగ నున్నది!

౧. యజ్ఞకేతుండు మిత్రఘ్నుఁ ♦ డగ్నికేతు
వక్రకేతులు, నలుగురు ♦ రాక్షసు లొక్క
మొగి రాముని నాల్గువై ♦ పులను గ్రమ్మి
కొండ్ల దెబ్బలు బాణము ♦ ల్గురియుచుండ.

రాము—

సీ. భయమున మూర్ఛతోఁ బర్వెత్తు ♦ పరుని. మంత్ర
బద్ధమై విల్వంబనున్ ద్రాచు ♦ పామును, మఱి
పైకెగసిపోవు పెంపును ♦ పక్షి నెపుడు
కొట్టఁ దగదు; చేతనయినఁ ♦ బట్టఁ దగును.

(నేపథ్యమున) పట్టుకో! పట్టుకో! అన్నరా! పాము! జుట్టులాగు!
అమ్మగో! కాళ్ళను గద యుద్ధముగఁ బెట్టెను! కన్నులలో మన్ను
గొట్టెను! అమ్మగో! అమ్మగో!

(వివిధరవములతోఁ బెద్దయల్లరి యగును.)

లక్ష్మ—ఇంద్రజిత్స్యందనలాలను లైనకపులకోలాహలము.

(నేపథ్యమున) ఊడఁ గొట్టు! మోకాలిచిప్ప లూడఁగొట్టు! విసరు!
తోఁకవిసరి మొదకుఁ జుట్టు! మూచెదవేమి? పట్టుకో! పట్టుకో! కాళ్ల
క్రింద ముండ్లకంచెలు పడవేయుచున్నాఁడు! అమ్మగో! అమ్మగో! అటు
కాదు. ఇటు; ఇటు. ఎగురుచున్నాఁడు! ఆఁ! ఆఁ! ఆఁ! ఆఁగు!
ఆఁగు! శ్రీరామపరిరక్షితోత్తరద్వారమువంక పరుగెత్తుచు
న్నాఁడు. రామచంద్రప్రభూ! మీవంకకు వచ్చుచున్నాఁడు.

లక్ష్మ—వానరవీరులారా! భల్లుకచమూయోధులారా! మీరు సందే
హింపఁ బనిలేదు.

సీ. ప్రబలబాహుదండముతోడఁ ♦ బనియె లేదు;
ఘోరసాధన మిప్పుడ ♦ కృపాణము రాదు;
[illegible] ♦ శస్త్రశక్తిఁ
బట్టుకొనవచ్చు; రానిమ్ము ♦ భయము లేదు.

(నేపథ్యమున) మేము వానిపైకి రానిచ్చుటలేదు. ఆతఁడే వ
చ్చుచున్నాఁడు.

లక్ష్మ—[illegible] జూచెదను?

గీ. బ్రహ్మలోకంబునకు నేగి ♦ బ్రహ్మతలలఁ
బట్టి వానితో గినిసి ♦ గొట్టి మఱియు
కినిసి దాని మోది వి ♦ హీనజీవుఁ
గాఁగఁ జేసివచ్చెద నయ్య ♦ క్షణములోన.

రాము—తీవ్రుఁడా! ఏను మంటివా? అలౌకికబాహుపరాక్రమము గల యంజనానందనుని మాటలు. ఆంజనేయా! మాయెడల నీకుఁ గల యనురాగము భగవంతుని నిర్హేతుకజాయమానకటాక్షమువంటి దే కదా! నాకు సంభవించిన ప్రారబ్ధమువంటిదే సుగ్రీవునకు వచ్చుటచే నే నాతనికి సాహాయ్య మొనర్చి యతనియనురాగమునకుఁ బాత్రుఁడ నైతిని. నేను నీ కేమైన యుపకార మొనర్చి యుంటినా? సీతాన్వేషణముఁ జేసి నా కమితానంద మొసంగితివి. యుద్ధమున ననేకరాక్షసులఁ జంపి నాకు సాహాయ్యసంతోషము గొనర్చుచుంటివి. ఇప్పుడు మా బాధఁ జూడలేక బ్రహ్మను వధింతు నంటివి. నీ వెంత చేయుట కైనఁ దగినవాఁడవే కాని,

గీ. నలువ వానికి వర మిచ్చె ♦ నాఁడు గాని
యిట్టిగతి నొందు మని శాప ♦ మిచ్చినాఁడె
మాకు? మాదు ప్రారబ్ధక ♦ ర్మ ఫల మిద్ది
బ్రహ్మ నూరక నిందింపఁ ♦ బాడి గాదు.

ఆ. వె. మాకుఁ దండ్రి లేఁడు ♦ మాదుసంసారముల్
పుత్రజనకస్థలముఁ ♦ బూన వయ్యె
మాతృదేవతలును ♦ మాయొద్ద లేరైరి.
ఇంత కేను, నాకు ♦ నతఁడు నంతె.

ఆ. వె. బహువిధకష్టదశలు ♦ ప్రాప్తమైనటు లెంతు
[illegible] నగునె ♦ యెఱుఁగ రాదు

హా. హా. హా.

సీ. ఇంతవానికి నిరతి ♦ నిట్టిపాటు
నిట్టియవమానమునిచేత ♦ నిట్టిపాటు
సంభవించిన యప్పుడు రా ♦ జ్యంబు లేల?
తల్లు లేల? తనయు లేల? ♦ తమ్ము లేల?
బంధుమిత్రసేవకు లేల? ♦ భాగ్య మేల?
ఐహికములగుని జెప్పు ♦ లాటలేల?
ఉన్నవిదె యుపయోగింప ♦ కుండినప్పుడు
యెప్పుడు లేదు లేదని చెడ ♦ నేర్చు టేల?
జరుగుచుండినయంతిము ♦ సంబున్నైన
మునది గాకుండినప్పు డీ ♦ ధనవిచార
మేల? మృదు లాడి యాచించి ♦ దేహమేకే
కి సుమ్ముఁ గట్టుకొనుచు నుండుటఁ ♦ [illegible] లేల?
మనసు ప్రజ్ఞలు గన్యాకేఁ ♦ [illegible]
పౌరుష ప్రతాపములు [illegible] ♦ [illegible]
భాగ్యము లెవరికైనాః బాధ ♦ [illegible]
నాఘుః దుర్గతి మాన్పను ♦ [illegible]
సత్పృటికి నాత్మృటయె మృతి ♦ [illegible]
బాలు నని సిద్ధమై యుండ ♦ వలయుఁ గాని
లంపటాలేల? చెడదెప్పు ♦ లాట లేల?
ప్రాకులాడుట లేల? పా ♦ ట్లాట లేల?

గీ. ఊరలోన విసాచి ♦ చేరునప్పుడు జనుల్
కాంతబుద్ధిని ♦ [illegible] యుండు
రెక్కడుఁ జూచిన ♦ నితిహాసకథనముల్,
వేదాంతచింతాప్ర ♦ వీణతలును,

వీథివీథికి హరి ♦ గాథ, లింటింటి కొ
క్కటి రెండుశివశక్తు ♦ లెటను జూడ
గ్రామదేవతలయో ♦ రలు, పోతరాజపూ
జలు, గణాధిపతుల ♦ సందడులును,

గీ. ముడుపులును, మ్రొక్కులును, బలి ♦ పోతు, లమిత
కుంభనైవేద్యములు, భక్త ♦ కోటితాండ
వములుఁ గల్గి గ్రామము శుభా ♦ వహ మగును; త
దాపద తొలంగ నెప్పటి ♦ యాట యగును.

గీ. కడుపునూడఁ గల్గెడుహరి ♦ గానకళల
కడుపుచల్లఁబడెడుదాఁక ♦ నిలుచు; ముక్తి
దాసరయ్యనారాయణ ♦ ధ్యానగాన
తత్పరత జోలి నిండెడు ♦ దాఁకఁ గాదె?

గీ. కలఁగనెడువాతఁ డిది కల ♦ గాని సత్య
గాథ కాదని యొకపుడు ♦ కనుఁగొనియును
మఱల మూఢుఁడైనట్టులు ♦ స్మృతుఁడు తన
భ్రమ నొలఁగియుఁ దిరిగి పిచ్చిఁ ♦ బడినయట్లు
ప్రకృతిపరిబద్ధజీవాత్మ ♦ యొకపు డైహి
కార్థమిథ్యాత్వవిజ్ఞాన ♦ మందియును ది
రిగి మహామాయలోన జా ♦ ఱి పడి మునిఁగి
మునిఁగి కెక్కు కెక్కని కొట్టు ♦ కొనును గాదె?

నేను నిష్ఠ పట్టెఁ. ఈమహామాయావు లగురాక్షసులు నిశ్చేష్ట తనొందినరామలక్ష్మణులను గ్రహించుకొని పోకుండ నేను వీరి ని గాఁపు గాయవలయును! రామ! రామ! రామ! (చుట్టుఁ దిరు [illegible]

గీ. ఇదిగో! నడఁ బూని సుగ్రీవుఁ డిచట నుండ
నిచట లేనిహనూమంతుఁ డీడ నుండ
రామలక్ష్మణు లిట నుండఁ బ్రాణ మొంది
పరుగు లిడనేల? వెనుకకుఁ దిరుగుఁడయ్య!

(నేపథ్యమున) అమ్మయ్యో! ఇంద్రజిత్తు! ఇంద్రజిత్తు! హా. హా. హా!

(కేకలు.)

(తిరిగి నేపథ్యమున)

గీ. అన్నకొంకుకొటుఁ బోలిక ననుసరించి
యింద్రజిత్తుని నన్న ధావించినారు
వీరాను హీతుఁడను; వీరరాజ మిత్రుఁడ; రఘు
వరపదాశ్రయనిరతుఁడ; నల్ల వంగులారం!

(తిరిగి నేపథ్యమునఁ బెద్దసవ్వడితో) ఆహా! ఆహా! ఆహా! మన విభీషణుఁడు; మన విభీషణుఁడు. ఆఁగు; ఆఁగు; పోకు; పోకు. తిరుగు; తిరుగు; దిగు; దిగు.

సుగ్రీ—ఆంజనేయా! ఇంద్రజిత్తున కింతగా భయమొందుచున్న వానరు లీరామలక్ష్మణమూర్ఛ వినినతరువాత నెట్లుందురో! ఎందాలకైన నుంచితే. నీవు వీరిద్దఱిని గ్రహించి కిష్కింధకు సుషేణవు దగ్గరికిఁ దీసికొని పోయి యచ్చట చికిత్స చేయించుచుండుము. ఇంతలో నేను రావణుని జంపి సీతాదేవిని గ్రహించుకొని వచ్చి శ్రీరామచంద్రునకు కప్పించి కృతార్థుఁడ నగుదును.

ఆంజ—అట్లానే. అయిన విభీషణునియభిప్రాయ మెట్లుండునో వినినపిదప మీయాజ్ఞల నాచరింతును.

(విభీషణుఁడు ప్రవేశించును.)

ఏమి? ఎత్త లేకుంటిని! ఊంఁడు. ఊంఁడు. కదలనే కదలఁడే! ఎంతబిం తగ నున్నది!

గీ. అర్కచంద్రుల భుజబలా ♦ ధ్యతను లాగి
చెఱియొకకరమున గ్రహించి ♦ గిఱగిఱంచుఁ
జక్రిసాధనముగఁ ద్రిప్పఁ ♦ జాలునేనుఁ
జచ్చునరుని గదల్పంగఁ ♦ జాల కుంటి.

ఊఁ. ఊఁ. శాంకరీ! భవానీ! దుర్గా! త్రిపురసుందరీ! ఊంఁడు.
(లేవదీయ యత్నించును.)

ఆంజ—మూఢా! అనుమానుభావు నెత్త నీతర మగునా? అతని నంటకుము. నీ విటురా! రా! ఇంక రావేమి?

రావ—వత్తును గాని నీ వెత్తి నాపీఁపునఁ బెట్టఁగలవా?

ఆంజ—నేను నీపీఁపునఁ బెట్టునది దానిని గాదు—దీనిని.
(జుట్టువంచి గుద్దును.)

రావ—హా! హా! హా! (నేలవ్రాలును.)

ఆంజ—హా! లక్ష్మణా! ఎంతప్రమాదము సంభవించినది. నిన్నెత్తికొని శ్రీరామమూర్తి సన్నిధికి వెడలెదను. (లేవనెత్తినిష్క్రమించును)

(నేపథ్యమున) అసురాధిపా! మహాప్రభూ! ఈయంగదుఁడు నీమిత్రుఁడు ద్విజిహ్వుఁడనైననన్నుఁ జంపుచున్నాఁడు.

రావ—(లేచి) హా హా! రాక్షసచమూయోధులారా!

గీ. ఏమ్పు లేల? మొత్తుకొనుట ♦ లేల? యిట్లు
త్రొక్కుకొనుచు బరుగు లేల? ♦ దిక్కు లేదె?
రావణుఁడు లేఁడని తలఁచి ♦ రా? వెనుకది
రిగిన జాగ్రత్త! మిమ్ము న ♦ ఱకెద నేనె.

లక్ష్మీశూన్యులు గావలె ♦ నంచుఁ గోరు
కొనెకుపిల్లియు వీరికం ♦ టెను ఘనంబు.

గీ. భటులు స్వయశఃప్రతిజ్ఞాది ♦ వైభవముల
కెపుడు చూడఁగఁదగదు, రా ♦ జేంద్రునకు య
శస్సమృద్ధి రాఁదగుసర్వ ♦ సాధనముల
నాచరించుటె యుత్కృష్ట ♦ మైనసేవ.

గీ. తన్నాథభక్తుఁ డొనర్పఁదలఁచుప్ర ♦ ఖ్యాతకార్య
మును భటుఁడు ముందుగాఁ జేసి ♦ భూపవరుని
కపయశంబును దేఁగూడ ♦ దన్నిగొప్ప
పనులకీర్తి రాజునకె చే ♦ ఱుపవలయు.

గీ. భటునిబుద్ధిచే నొకగొప్ప ♦ పని జరిగిన
నైన నదికూడ రాజుచే ♦ నైనయట్లె
యుంచవలయు మహారాజు ♦ గుండ భటుని
ధిషణ మెఱయవలయుఁ గాచ ♦ దీపమట్లు.

కావున నేనిప్పుడు తొందర పడి సుగ్రీవుని విడిపింపను. అదిగో! కుంభకర్ణుఁ డాతని నెత్తుకొని యిటకే వచ్చుచున్నాఁడు.

(కుంభకర్ణుఁడు సుగ్రీవు నెత్తుకొని ప్రవేశించును.)

కుంభ—సీ. నీదుభ్రాతకతంబున ♦ నూది యిట్లె
నాదుభ్రాతను బడద్రిప్పి ♦ నాఁడు; నేఁడు
నిన్నుఁ గక్షాంతరంబున ♦ నిలిపి భ్రాతృ
పరిభవ ఋణముఁ దీర్చి ♦ వైచినాఁడ.

మ—మహోదరా! ఇటు. ఇటు.

(మహోదరుఁడు ప్రవేశించును.)

మ—అంతకుతనఖక్షతాచార మొక్కటి లోపముగ నున్నది కానివిజయశ్రీస్వీకరణమహోత్సాహమునఁ బ్రకాశించుచున్నావు.

ద్వా.—మీదిక్కుమాలినకలకలము సర్వదా వినుటకే నాకు ...
భవించిన ట్లున్నది.
(నేపథ్యమున) బాధిర్యమా? పరాకా? పొగరా? ... నీకు
నాఁగవేమి?

క్రో—అమగో! రావణుఁడు విభీషణుని వెంటాడించుచున్నాఁడు. ...
ము పోవుదము. (నిష్క్రమించెదరు.)

ఇది విష్కంభము.

...MANA AND ... SPI ... NAMP...

ప్రదేశము—యుద్ధరంగము.

(ప్రవేశము—విభీషణుఁడు పాఱిపోవుచుండఁగ రావణుఁడు.)

రావ—అరే! బాధిర్యమా! పరాకా! పొగరా! ...! ... నీకు
నాఁగవేమి?

విభీ—నేను జెప్పినమాటను నీవు వింటివా? సీత నిమ్మన్న ...?
యుద్ధము వలదన్న మానితివా? నీమాట నేనేల ...?

రావ—ఆలాగంటరా? మూర్ఖా! నీరహస్యము ... 
మని మారరహస్యములన్నియు నీవ్రజయులువు... 
డుకును నేను ఖండించితినని యేనా నీవు నాకొ...?

విభీ—నీపుత్త్రుని నీవే చంపుకొంటివి?

రావ—నేనే చంపుకొంటి నంటరా! పాపీ! కులద్రోహీ! ... నా
మ్మునిఁగూడ నేనే చంపుకొందును. (...
గాల్పించితివా? నాకొంపఁ గూల్చితివా? నా...
వా? నావంశము దగ్ధము సేసితివా? నా...

